# మినీ కథ

# పోలీసం బుద్ధి

"పోలీసెంకటసామంటే ఏటనుకున్నావే నంజా? చెట్నీ చేసిగల్ను జాగర్త."

"వొద్దయ్యా నన్నొదిలెయ్."

"వొదిలెయ్యాలా! హాఁ....హాఁ....హాఁ.... నా చేతిలో చిక్కిందెవత్తైనా తప్పించుకుందటే.... ఈరోజు నిన్ను కుళ్ళబొడిచేస్తాను చూస్కో!"

"వొంటరి ఆడదాన్ని.... నా మానం తీకయ్యా!"

"భలే జోకేశావే...వొంటరిగా ఆడద్దొరికినా.. ఆడ గాడిదైనాసరే మానంతీక మాయమ్మే....నినోట్లో ఏలెట్టుకూకుంటాడటే ఏ ఎదవైనా? అందులోనూ ఈ ఎర్రటోపీ ఎంకటస్వామి.... నా సామిరంగా.... మాఁ.... నిగ నిగ లాడిపోతుండాదే నీ వొళ్లు. ఇస్పాంజిబెడ్డుకంటే బాగుందంటే నమ్ము!"

"నీ జిమ్మడా'.... అట్టా ఎనుబోతులా పైనబడ్తాన్నావే. ఆడదంటే అలుసా."

"అమ్మ.... నీయమ్మ బజారు నంజా నన్నే తోసేస్తావుటే? పైగా సినేమా డైలాగులు ఇంక ఇంక నిన్నొదిలేది లేదు.... 'రేపు' చేసేసెయ్యాల్సిందే ఇది టేషనుకాదు.... ఇల్లని.... ఇంతసేపు వూర్కుంటే.... మరీ రెచ్చిపోతున్నావే.... నిన్ను.... నిన్నూ.... వూ....యా....!"

"అయ్యో. నా మానం తీసేస్తున్నాడు.... రక్షించండి రక్షిం....!"

* * *

సమయం రాత్రి పన్నెండు.... పోలీసెంకటసామి ఇంట్లో అంకమ్మ శివాలు విని ప్రక్కింట్లో క్రొత్తగా దిగిన క్రొత్త దంపతులు సుబ్రావ్-అలివేలు తారెత్తిపోయారు. ఓ ఆడది అన్యాయంగా ఆహుత్తై పోతుందే. అలివేలు తెగ బాధపడింది. వెధవ చచ్చినోడు భార్యని ఎక్కడికో పంపేసి ఎవత్తినో ట్రాప్‌చేసి రేప్ చేస్తున్నాడు కాబోలు! అనుకుని సుబ్రావ్‌ను "బావా వెళ్ళి అబలను ఆదుకో." అని పురమాయించింది.

తమ శోభనాన్ని సగంలోనే ఆపేసి వూడిపోయే లుంగిని వూతబెరికేసి వుగ్రుడైపోయి ఎక్కుపెట్టిన బాణంలా వెళ్ళి ప్రక్కింటి ఎంకటసామి ఇంటికెళ్ళి తలుపు బాదాడు....

అంతవరకు రేగిన రేపు శబ్దాలు నిశ్శబ్దమయ్యాయి. ఎంతకీ తలుపు తెర్చుకోకపోయేసరికి హీరోలా తలుపుల్ని. తన్నాడు. భళ్ళున వూడి కిందపడ్డాయి అవి. ఎదురుగా తనుచూసిన దృశ్యం చూసి అవాక్కయ్యాడు.... ఇద్దరాడాళ్ళ శరీరాన్ని తనలోనే కల్పుకున్న ఓ పెద్ద ఆడకాయు ఎంకటసామిని క్రింద పడేసి పైన కూర్చుని వుంది. ఆవిడకు లంగా, జాకెట్టు లేకపోతే సుబ్రావ్ భయపడి పరుగెత్తాల్సిన వాడే.!

"ఏంటయ్యా! నీకేవన్నా గ్నానం వుందా! మొగుడు- పెళ్ళాలున్న యింటికి....అర్ధరాతిరి- అదీ తలుపు పగలగొట్టి వచ్చి....అట్టా గుడ్లప్పగించి చూస్తావ్ సిగ్గులేదూ?"

ఈసారి మరీ ఆశ్చర్యపోయాడు సుబ్రావ్. ఇంతలో అలివేలు కూడా వచ్చింది. "ఏంటమ్మా అట్టా వాగుతున్నావ్ నువ్వేకదా రక్షించమని అరిచావ్. పోనీ పాపంఅని లుంగికూడా వదిలేసి మావారొస్తే.... అయ్యన్నే. తప్పు బడ్తున్నావ్!" కోపంగా అంది.

"అయ్యో మీరు కొత్తగా వచ్చారా తల్లీ! ఇది రోజూ జరిగే తంతే" సుబ్రావ్- అలివేలు కల్సి కొశ్చన్ మార్కు ఫేసు పెట్టారు ఈసారి!

"ఇదంతా నా ఖర్మ! ఈడు నా సొయాన తాలికట్టిన మొగుడే కాని... కోరిక తీరిసే మొగుడు కాదు.... టేషన్లో రేపులు చేసి, చేసి నీరుగారిపోయి.... పెళ్ళాంకాడి కొచ్చేసరికి ఊపే మర్చిపోతాడు.... టేషన్లో టెనషను యింట్లో కొచ్చేసరికి చల్లబడిపోతుందేని సక్కాముక్కా లేసుకుంటాడు. అట్టాగయితే నేనెట్టా చచ్చేదిరో ఎంకన్నా అని ఏడిస్తే....ఇదో.... ఈ ఐడియా ఇచ్చాడు. ఎవర్నయినా రేపు చేసేయాల్సిందేనే అంకాళీ.... తప్పదు.... నువ్వు పరాయి ఆడదానివనుకోవాల్నా ఇంటిని టేషననుకోవాల్నా! అప్పుడే వస్తుంది కిక్కు' అని.... అప్పట్నుంచి నేను అరిచి గీపెట్టడం.... ఆడు నన్ను బలవంతం చేసినట్టు చేయడం! అప్పటిగ్గాని ఆడు ఎలగక పోవడం!! ఎందుకులేమ్మా నాగోడు.." అంతవరకు ఎంకటసామిపైనే కూచొన్న అంకాళి కళ్ళు నీళ్ళెట్టుకుని తనగోడు గోడించుకుంది.

"భలే పోలీసువయ్యా! బుద్ధి పోనిచ్చుకున్నావ్ కాదు....పద....పద అలివేలూ....రేపే మనం ఇల్లు మారుద్దాం! లేకపోతే కొద్దిరోజులుంటే వారు- వీరౌతారని.... నేను ఎంకటసామినైతే నీపని కష్టం!" అన్నాడు. నవ్వుకుంటు అలివేలు సుబ్రావ్ ననుసరించింది లుంగితోబాటు—

(బుజాలు తడుముకుంటే అది నాపొరబాటు కాదు)



-ఎం.వి. సుబ్రమణ్యం

ఎ.ఎస్.ఎం, కలికిరి-517234.